ENTRY GUIDELINES
(NO ENTRY FEE FOR PARTICIPATION)

# Mitsubishi Asian Children's Enikki Festa

2019-2020

Organizers: Mitsubishi Public Affairs Committee, Asian Pacific Federation of UNESCO Clubs and Associations
National Federation of UNESCO Associations in Japan
Local Organizer (in India): Confederation of UNESCO Clubs and Associations of India (CUCAI)
Supported by: United Nations Educational Scientific and Cultural Organization (UNESCO)

Participating Countries and Region (tentative): People's Republic of Bangladesh, Kingdom of Bhutan, Brunei Darussalam, Kingdom of Cambodia, People's Republic of China, India, Republic of Indonesia, Republic of Kazakhstan, Republic of Korea, Laos People's Democratic Republic, Malaysia, Republic of Maldives, Mongolia, Republic of the Union of Myanmar, Federal Democratic Republic of Nepal, Islamic Republic of Pakistan, Republic of the Philippines, Republic of Singapore, Democratic Socialist Republic of Sri Lanka, Chinese Taipei, Kingdom of Thailand, The Democratic Republic of Timor-Leste, Socialist Republic of Viet Nam and Japan

---

**ఉద్దేశ్యము :-**

ఆసియా ప్రజల దైనందిన జీవనవిధానమును దైనందిన ఉదాహరణల ద్వారా ప్రపంచవ్యాప్తంగా అర్థం చేసుకొనుటకు పిల్లలకు అవకాశము కల్పించుటకై ఈ కార్యక్రమం రూపొందించబడినది. ఆసియా ఖండంలో 24 దేశాలు మరియు వివిధ ప్రాంతాల పిల్లలు "Here is my life" అనే రచన వస్తువు (Theme) పై వివిధ దైనందిన ఉదాహరణలతో బొమ్మలువేసి రంగులు వేయుదురు. ఆసియాలోని సంస్కృతిని తెలుసుకొనే ఈ సంఘటనలో పాల్గొనుటకు మీ మిత్రులు మిమ్ములను ఆహ్వానించుచున్నాము. ఇందులో అనుదిన చర్యల ఉదాహరణలు 5 పేజీలలో ఇవ్వగలరు.

1990లో ఈ కార్యక్రమం ప్రారంభించిన నాటి నుండి 13 పర్యాయములు ఈ పోటీలు నిర్వహింపబడగా అందులో 24 దేశాల నుండి 751069 మంది పాల్గొన్నారు.

"ENIKKI" అనగా ఉదాహరణలతో కూడిన దినచర్య.

జపాన్ దేశంలో ఒక అలవాటు ఉన్నది. అదే "ENIKKI" ప్రతిదినము తమకు కలిగే ఆలోచనలు, అనుభవాలు డ్రాయింగు రూపములో / బొమ్మలకు రంగులు వేయుట ద్వారా తెలియజేసి ఆ బొమ్మపై వారి అభిప్రాయమును వ్రాయుట అలవాటు. వారు చూచినటువంటి / విన్నటువంటి, చేసినటువంటి వారి సంస్కృతిని తెలిపేది. ENIKKI వారి సంస్కృతిని సమర్ధవంతంగా అర్ధమగు సాధనము ENIKKI.



**ఈ కార్యక్రమ నియమిత కాలవివరణ :-**

1. ప్రవేశ దరఖాస్తు పంపు సమయం : 2019- జూలై 1 నుండి 2019-అక్టోబరు 31 వరకు
2. జాతీయ స్థాయిలో పరిశీలన 2019- నవంబరు వరకు
3. అంతర్జాతీయ స్థాయిలో పరిశీలన - 2020- ఏప్రిల్
4. అవార్డుల ప్రకటన - 2020- మే
5. అవార్డుల ప్రధానోత్సవము మరియు సాంస్కతికంగా ఇచ్చి పుచ్చుకొను కార్యక్రమం - తాత్కాలికంగా నిర్ణయింపబడినది అక్టోబరు - 2020.

**<u>"THEME"</u> రచనా వస్తువు :-** "HERE IS MY LIFE" "ఇది నా జీవితం" పిల్లలు తమ అనుదిన జీవితంలో ఏ అంశమునైనను ఎంపిక చేసుకొనవచ్చును. పిల్లలు తమ అనుదిన జీవితంలో చేసినది, చూసినది, అనుభవించినది లేదా మనసులో ఉన్నది ప్రకృతి, వాతావరణము, ఇష్టమైన ఆటలు, కుటుంబము మరియు మిత్రులు పాఠశాల అనుభవాలు, స్థానిక పండుగలు ఉత్సవాలు, సాంప్రదాయ పద్ధతులు ఏదైనా సరే ఆసియాలోని ఇతర మిత్రులు తెలుసుకొనే విధంగా అర్థం చేసుకొనేందుకు మీ డ్రాయింగు, చిత్రలేఖనం ఉపయోగపడాలి.

**అర్హత :-** 6-12 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు

**ఫార్మాట్ :-** ఎ4 సైజ్ డ్రాయింగు షీటులో పైన పేజీలో 2/3 భాగం క్రింద 1/3వ భాగంలో ఆ డ్రాయింగు పై వివరణ.




**డ్రాయింగు షీటు వెనుక వైపు రాయరాదు.**

**డ్రాయింగు / పెయింటింగు వస్తువులు :-** డ్రాయింగు వేయుటకు పెయింటింగు వేయుటకు కలర్ పెన్సిళ్ళు, క్రేయిన్లు, వాడుకొనవచ్చును.

**ముఖ్య గమనిక :-** ప్రతి డ్రాయింగు వేరు వేరు పేజీలలో ఉండవలయును.

**ప్రవేశ విధానము :-** ప్రతిపేజీ వెనుక ఆ పిల్లవాని పేరు వ్రాయవలయును. ప్రతి పేజీపై 1 నుండి 5 వరకు నంబర్లు వేయవలయును. బొమ్మలు వేయబడి, వివరణ రాయబడి మీ పేరు వెనుకవైపు రాయబడి, 1, 2, 3, 4, 5 నంబర్లు వేయబడిన షీట్లు ఒకటిగా చేర్చి ప్రవేశ దరఖాస్తును దానికి జతచేసి కుట్టవలయును. దానిని క్రింద ఇవ్వబడిన అడ్రసునకు పంపవలయును. పంపిన ప్రతి దరఖాస్తు పై పాఠశాల ప్రిన్సిపల్ / హెడ్మాష్టర్ ఆ డ్రాయింగు, ఆ వివరణ ఆ పిల్లవానిదేనని తప్పనిసరిగా ధృవీకరించవలయును. అదనంగా లామినేషన్ గాని మరి ఏ విధంగా డెకరేట్ చేయరాదు.

**గుర్తించుకొనవలసిన ముఖ్య విషయాలు :-**

1. గీసిన డ్రాయింగు లేదా రంగులద్దిన బొమ్మ స్వతంత్రంగా వేసినదై ఉండాలి. ఈ క్రింద తెలియజేసిన విషయములలో ఏ ఒక్క అంశమునకు సంబంధించిన ఆ డ్రాయింగు లేదా రంగులద్దిన బొమ్మ అనర్హత కల్గినదిగా లెక్కింపబడును.

ఎ) కార్టూనుకు గాని, బొమ్మకుగాని, వాక్యమునకు గాని అది ఏక సారూప్యము కలిగినచో

బి) ట్రేడ్ మార్కును, లేదా విగ్రహము లేదా కటౌట్ హక్కులను ఉల్లంఘించినట్లైన

సి) వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, ప్రకటనలలో గల ముద్రింపబడిన కటౌట్లకు సారూప్యము కలిగిన

2. డ్రాయింగు / పెయింటింగు స్వహస్తములతో వేసి, వివరణ కూడా స్వహస్తములతో వ్రాయబడవలయును. మరే ఇతరము లెక్కలోనికి గైకొనబడదు.

3. పిల్లలు తమ డ్రాయింగును / పెయింటింగును తరగతి గదులలో మాత్రమే వేయవలసిన అవసరము లేదు. హోమ్‌వర్క్‌లాగా ఇంటి దగ్గర వేసుకొనవచ్చును. అయితే పాఠశాల స్థాయిలో పరిశీలన జరుపునపుడు ఆ పిల్లవాడు స్వతంత్రంగా తన స్వహస్తములతో వేసినట్లుగా ప్రిన్సిపల్ / హెడ్మాష్టర్ లేదా సంబంధింత ఉపాధ్యాయుడు ధృవీకరించవలయును.

**ఎంపిక విధానము :-** పరిశీలించు న్యాయనిర్ణేతలు డ్రాయింగు / పెయింటింగు నైపుణ్యమును మాత్రమే గాక నిజ జీవన విధానము, సంస్కృతిని మాత్రమే గాక ఆలోచనలు పరిగణలోనికి తీసుకొందురు. అనగా మీ దేశము లేదా మీ ప్రాంతములో గల సంస్కృతి, జాతీయ లక్షణాలు, స్థానిక ఆచార వ్యవహారములు, స్థానిక జీవన విధానము, స్థానిక పరిసరాల ప్రభావము మొదలగు అంశములు (ENIKKI) లో రూపాంతరము కాగలవన్న విషయాన్ని పరిగణిస్తారు. పిల్లవాడి చురుకుదనాన్ని పరిగణలోనికి తీసుకుంటారు.

4. నిర్మాణము, జాగరూకత, పని విధానము ఏ తీరుగా ఉన్నదో ENIKKI గమనించును.

ఇవ్వబడిన అంశమును ప్రత్యేకతను ఎంత మాత్రము ENIKKI గ్రహించగలదు. (పరిమాణమును మించిన, అడ్డముగా వ్రాయబడిన, ఒక్క డ్రాయింగు మాత్రమే కలిగిన అనగా ఐదు ప్రతులకు బదులు 1 మాత్రమే ఉన్న, పుస్తకముల నుండి, మ్యాగజైన్ల నుండి కత్తరించబడి అతికించిన, స్వంత డ్రాయింగు అని సంబంధిత ప్రిన్సిపల్ / హెడ్మాష్టరు నుండి ధృవీకరణలేని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరించినట్లు న్యాయ నిర్ణేతలు అభిప్రాయపడినా అట్టివానిని పరిగణనలోనికి తీసుకొనబడవు.

**ఎంపిక పద్ధతి : పాఠశాల పరిశీలన కమిటి :**

ప్రాథమిక స్థాయిలో పాఠశాల స్థాయిలో పరిశీలన జరిపి ఎంపిక చేయబడును. పాఠశాల స్థాయి కమిటీలో డ్రాయింగు టీచరు, భాషా పండితులు ప్రిన్సిపల్ లేదా హెడ్మాష్టరు కమిటీ సభ్యులుగా నుందురు. ఈ కమిటీ ఎంపిక చేయబడిన 5 డ్రాయింగులను స్థానిక కమిటీకి పంపెదరు. వారు దానిని జాతీయ స్థాయి ఎంపికకు పంపెదరు.

**ముఖ్య గమనిక :–** 6–12 సం॥ల మధ్య వయసు కలిగిన ఎంతమందైనను ఈ పోటీలో పాల్గొన వచ్చును. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికేట్‌లు ఇవ్వబడును. ఉదాహరణకు ఒక పాఠశాలలో ఈ పోటీలో 100 మంది పాల్గొనినపుడు 5 మంది మాత్రమే ఎంపిక కాబడెదరు. కాని పాల్గొన్న 100 మందికి సర్టిఫికేట్లు ఇవ్వబడును. అయితే 100 మందికి సంబంధించిన పూర్తి వివరములు అనగా పేరు, తరగతి, వయసు వివరములు పాఠశాల నుండి స్థానిక నిర్వాహకునికి పంపవలయును.

**జాతీయ పరిశీలన కమిటీ :–** జాతీయ స్థాయి కమిటీలో డ్రాయింగు మరియు భాషాపరమైన పరిజ్ఞానము గలవారుందురు. వారు మూల్యంకనం చేసి 8 అంతర్జాతీయ నిర్వాహకుల అవార్డులు, 300 స్థానిక నిర్వాహకుల అవార్డుకు ఎంపిక చేస్తారు.

**అంతర్జాతీయ పరిశీలన కమిటీ :–** ఎంపిక చేయబడిన 8 డ్రాయింగులను అంతిమ ఎంపిక కొరకు డ్రాయింగులో, భాషాపరంగా అంతర్జాతీయ స్థాయిలో మేధావులతో కూడిన అంతర్జాతీయ కమిటీకి పంపబడును. నిర్వాహకులకు పంపబడిన డ్రాయింగులు తిరిగి వెనుకకు పంపబడును. అంతేగాక వాటిని ఏ రూపంలోనైనా ఉపయోగించుకొనుటకు ENIKKI కి అధికారము గలదు.

**అవార్డులు :–**

**గ్రాండ్ ప్రిక్స్ అవార్డు (1) ఒకటి :**

గుర్తించుకో గల మెడల్ మరియు 4 లేక 5 రోజులు జపాన్‌లో తల్లి/దండ్రితో ఉండే విధంగా ఆహ్వానము. అక్టోబరు 2020 (తాత్కాలికంగా నిర్ణయింపబడినది) ఈ ఉత్సవ కార్యక్రమం ఉండును. అనుకోని సంఘటన ఏదైన జరిగినచో ఈ కార్యక్రమము రద్దుకాబడి సదరు జ్ఞాపిక మరో విధంగా అందజేయబడును.

| | Name | | Name and Address School |
|---|---|---|---|
| 1st 1990-1991 | Ela Singh | F | Kendriya Vidyala, Kaulagarh Road, ONGC Colony, North, Dehradun, Uttarakhand |
| 2nd 1991-1992 | No Participation | | XXX |
| 3rd 1993-1994 | No Participation | | XXX |
| 4th 1994-1996 | Vishalakshi Bhat | F | Kendriya Vidyalaya, Donimalai,Beliary, Karnataka |
| 5th 1997-1999 | Rinky Katare | F | Kendriya Vidyalaya 1-STC Jabalpur, Madhya Pradesh |
| 6th 2000-2002 | Bhupendra Singh Thakur | M | Kendriya Vidyalaya No.1, Mangor Hills, Vascodagama, Goa |
| 7th 2003-2005 | Shivaprasad Karmala Achar | M | Govt.Model Higher L.Primary School, Puttur, Dakshin Kannada, Karnataka |
| 8th 2006-2007 | Aritra Nath | M | Vivekananda Mission School, Vivek Ville, Joka, Kolkatta, West Bengal |
| 9th 2008-2009 | Lakshmi Prasad K. Achar | M | D.K.Z.P.H.P.School – Puttur, D. Kannada, Karnataka |
| 10th 2010-2011 | Nitish Agarwal | M | Bengali Art Academy – Sector 19, Noida, Uttar Pradesh |
| 11th 2012-2013 | Shrutisheela Deka | F | Pioneer Academy – Puthimari, Rangia, Kamrup, Assam |
| 12th 2015-2016 | Tamanna Swain | F | Delhi Public School, Nalco Nagar, Angul, Orissa |
| 13th 2017-2018 | Piyush Kumar Sahu | M | Delhi Public School, Nalco Nagar, Angul, Orissa |

**అంతర్జాతీయ నిర్వాహకుల అవార్డులు (7) :**

Mistubishi Public Affairs Committee Award (One), Asian Pacific Federation of UNESCO Clubs and Associations Award (One), National Fderation of UNESCO Associations in Japan Award (One) And Excellence Award (Four) winners will receive certificates of the award and commemorative gifts (through the local organizer)

**స్థానిక నిర్వాహకుల అవార్డులు (300) :**

కాన్ఫెడరేషన్ ఆఫ్ యునెస్కో క్లబ్స్ & అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (CUCAI) అవార్డు గెలిచిన వారు సర్టిఫికేట్‌తో పాటు జ్ఞాపికలను ధృవపత్రములను పొందెదరు. www. cucai.org వెబ్‌సైట్ నుండి ప్రవేశ మార్గదర్శకాలను, ప్రవేశ దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

ప్రవేశ దరఖాస్తులకు సంబంధించి మీకేమైనా అనుమానాలున్నచో ఈ క్రింది వారితో సంప్రదించవచ్చును.

ధీరేంద్ర భట్నాగర్, సెక్రటరీ జనరల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ యునెస్కో క్లబ్స్ & అసోసియేషన్ ఆఫ్ ఇండియా (CUCAI), 119, మునిర్కా విహార్, కొత్త ఢిల్లీ -110067. మొబైల్ : 09868977028, 9599377656 మరియు 9810694008. ఈ-మెయిల్ : dhirendra.bhatnagar@gmail.com

**ఎ4 సైజ్ పేపర్‌పై నిలువుగా వేయబడిన డ్రాయింగులు మరియు వివరణలు - 5 డ్రాయింగు షీట్లు ప్రక్క బొమ్మలో చూపిన విధంగా**

బొమ్మ వేసిన 5 పేజీల వెనుకవైపు మీ పేరు, తరగతి మరియు పాఠశాల పేరు తరువాత 1, 2, 3, 4, 5 నంబర్లు పేజీలపైన వేయవలయును. ప్రక్క బొమ్మలో చూపిన విధంగా 5 డ్రాయింగులు దానిపైన ప్రవేశ దరఖాస్తును ఉంచి పంపవలయును. ఎ4 సైజు పేపర్లో నిలువుగా మాత్రమే వ్రాయవలెను అడ్డముగా వ్రాయరాదు.




